విశాలాంధ్ర → విశాఖపట్నం → అనకాపల్లి → అల్లూరి సీతారామరాజు

సీపీఐ నాయకుడిని పరామర్శించిన నేతలు

విశాలాంధ్ర - విశాఖ : ఇటీవల అనారోగ్యానికి గురైన సిపిఐ సీనియర్ నాయకుడు, ఇస్కఫ్ జాతీయ నాయకుడు టిఎస్ సుకుమారన్‌ని శనివారం వారి స్వగృహంలో సీపీఐ నేతలు పరామర్శించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యురాలు ఎ.విమల, ఎ.ఆదినారాయణ, ఎం.శ్రీనివాసరావు పరామర్శించారు. సుకుమారన్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు

విశాలాంధ్ర - యలమంచిలి: ఎలమంచిలి ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరయ్యకి ఉత్తమ అధికారి అవార్డు వరించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి రాజన్న దొర ద్వారా చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును వీరయ్య అందుకున్నారు. అదేవిధంగా యల మంచిలి మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు కూడా అవార్డు అందుకున్నారు.

కె.కోటపాడు: స్థానిక తహశీల్దార్ రమేష్ బాబు జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి పి.రాజన్న దొర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే వెటర్నరీ ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ సమీరా బేగానికి అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ ఈసీ రామునాయుడు, టీఏ సత్యనారాయణ, సీఓ లక్ష్మి, ఎఫ్ఏలు సాయి, అక్కునాయుడు, సింహా చలంలు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీలో స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛభారత్ ప్రచార

సారథిగా, ఐఈసీఎల్ ఇన్చార్జిగా, సహాయ పౌర సంబంధాల అధికారిగా సేవల ందిస్తున్న ఎన్.నాగేశ్వరరావుకు ఉత్తమ అధికారి అవార్డు వరించింది. పోలీస్ బ్యారెక్స్‌లో జిల్లా అధికారులు నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఇన్చార్జి మంత్రి విడుదల రజిని, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే

అలాగే జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగంలో జోన్ 3, 4లో టీపీఓగా, టీపీఎస్‌గా విధులు నిర్వహిస్తున్న డి.తేజేశ్వరరావుకు ఉత్తమ అధికారి అవార్డు వరించింది. అవార్డును చీఫ్ సిటీ ప్లానర్ సునీతల సమక్షంలో అందజేశారు.

జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ వి.సునీతకు ఉత్తమ అధికారిగా అవార్డు వరించింది.

యస్.రాయవరం: మండల అధికారులుగా పనిచేస్తున్న ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సత్యవతిలకు జిల్లా ఉత్తమ అధికారుల ప్రశంస పత్రాలను అందజేశారు. సోమవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లోని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాజన్న దొర చేతుల మీదుగా ప్రశంసాన్ని అందుకున్నారు. ఈ ఎంపిక పట్ల మండలంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ముంచింగిపుట్టు: మండలంలో వివిధ శాఖలలో పని చేస్తున్న నలుగురికి జిల్లా ఇన్చార్జి మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నట్టు ఎంపీడీఓ ఆర్‌వీఎస్ రమేష్ తెలిపారు. ఐసిడిఎస్ గ్రేడ్1 సూపర్వైజర్ సమరెడ్డి రాజేశ్వరి, పంచాయతీరాజ్ శాఖ ఉత్తమ జూనియర్ సహాయకుడు చెట్టి వెంకటరమణ, కిలగాడ పంచాయతీ కార్యదర్శి జి.మహేష్, మాకవరం డిజిటల్ అసిస్టెంట్ యు.నరేష్‌లు మంత్రి అమర్నాథ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు వీరిని ఎంపీడీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌లు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్నీ కాపాడండి.. నినాదంతో ఈనెల 17వ తేదీన విశాఖలో ప్రారంభం కానున్న సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. సుజాతనగర్, భగత్ సింగ్ భవన్ సీపీఐ కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ యాత్ర వచ్చే నెల 8న తిరుపతిలో ముగుస్తుందని తెలిపారు. దేశంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా పట్టి పీడిస్తున్నాయని ప్రజా సమస్యలు తెలుసుకొని వారిని చైతన్యవంతులను చేసేందుకు ఈ యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ పెందుర్తి ఏరియా కార్యదర్శి ఎన్.అసిరినాయుడు, విజయ, మల్లేష్, రాజు, హరీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: ఈనెల 17న చేపట్టే సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ తెలిపారు. ఈ మేరకు ఉక్కు నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తారని అన్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి తాండ్ర కనకరాజు, జె.రామకృష్ణ, నాయకులు కె.ఎస్.ఎన్.రావు, కె.రాజబాబు, త్రినాథరావు, బోసుబాబు, పెద్ది రాజు, మోహన్ బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

తగరపువలస: సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తగరపువలస మెయిన్ రోడ్‌లో జీఆర్ భవన్ ఆఫీస్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాట యోధులకు ఘన నివాళులర్పించారు. ఈ నెల 17న సీపీఐ పార్టీ నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని, రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈ యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు వద్ద బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి దుంప శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు అల్లు బాబురావు, చిట్టివలస లేబర్ యూనియన్ కార్యదర్శి కొండపి ఈశ్వరరావు, సీపీఐ భీమిలి ఏరియా సహాయ కార్యదర్శి కానూరు రాంబాబు, మోర అప్పలరాజు, చిల్ల అప్పలసూరి, చిల్ల రాంపైడి, మాఊరి వీర్రాజు, మద్ది రాంబాబు, వెల్దుటిరాము, తూతికి సోమరాజు, నువ్వ ఆదినారాయణ, ఏరుసు అప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పాడేరు మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: సీపీఐ పాడేరు మండల సమితి సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పొట్టిక సత్యనారాయణ హాజరు కాగా సమావేశానికి మాజీ మండల కార్యదర్శి కూడా రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పాడేరు పట్టణంలో నీటి సమస్య పెద్ద ఎత్తున ఉందని అన్నారు. పాడేరులో జిల్లా ఆసుపత్రి ఉన్నప్పటికీ గిరిజన ప్రజానికానికి మెరుగైన వైద్యం అందించడంలో అధికారులు నిర్లక్ష్యాన్ని కనుబరుస్తున్నానని అన్నారు. అనంతరం సిపిఐ పార్టీ పాడేరు మండల నూతన కమిటీ ఎన్నిక కాగా మండల కార్యదర్శిగా కె.చంటిబాబు, సహాయ కార్యదర్శులుగా అమర్, రత్నంలను, మండల సమితి సభ్యులుగా మున్నా, శివ, వరలక్ష్మి, విమల, రాజు, మారుతీలను ఎన్నుకున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామానికి చెందిన జడ్డంగి సత్యనారాయణ కుమార్తె సంతోష్ కుమార్‌కి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ 50వేల రూపాయలు చెక్కును నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెలు భాస్కర్ నాయుడు, అల్లూరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచన సుజాత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివ, వాలంటీర్ కర్రి రాజేష్, కన్నూరి రాజబాబు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మాంసం అమ్మకాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్వాతంత్ర్య దినోత్సవం రోజు కూడా పాయకరావుపేటలో మాంసం అమ్మకాలు యదేచ్ఛగా కొనసాగాయి. మాంసం దుకాణాలు తెరచి మామూలు రోజులు లాగానే అమ్మకాలు చేశారు. పట్టణంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఒక రెస్టారెంట్‌లో మాంసంతో కూడిన వంటలు తినేందుకు ప్రజలు కిక్కిరిసిపోయారు. రెస్టారెంటు ముందు బాగంలో జాతరను తలపించింది. మాంసం అమ్మకాలు యదేచ్ఛగా జరుగుతున్నా సంబందిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

విశాలాంధ్ర - విశాఖ: అధికారం పాలకపక్షం, ప్రతిపక్షం.., రెండూ ప్రజా సమస్యల పట్టించుకోవడం లేదని సీపీఐ తూర్పు నియోజవర్గ కార్యదర్శి షేక్ రెహమాన్, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.కాసుబాబు విమర్శించారు. 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఆరిలోవ బి.టి.ఆర్. నగర్ ఏరియా, ఆరిలోవ కోలనీ చివర బస్ స్టాప్ వద్ద ఆత్మీయ ఆటో స్టాండ్ ఘనంగా నిర్వహించింది. ఈ నెల 17 నుండి సెప్టెంబర్ 8 వ తేదీ వరకు జరగనున్న సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.నూకరాజు, గారా శ్రీను, జి.నారాయణరావు, సిపిఐ కార్యదర్శి కె.లక్ష్మణరావు, వెంకట్రావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వతంత్ర పోరాట స్ఫూర్తితో క్విట్ మోడీ - సేవ్ ఇండియా అనే నినాదంతో మరో స్వతంత్ర పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దూరి శంకర్, బి.ప్రతాప్, లంక గోవింద్, గండ్రెడ్డి సతీష్, పి.సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లి సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పతాకావిష్కరణ చేశారు. ఏడు దశాబ్దాలు దాటినప్పటి స్వాతంత్ర్య ఫలితాలు సామాన్యులకు అందకపోవడం విచారకరమన్నారు. దేశాన్ని ఏలుతున్న నేతలు కుల, మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ మనుషుల మధ్య అంతరాలను పెంచుతున్నారని, కష్టపడి సాధించిన దేశ సంపదను కొంతమంది కార్పొరేటు శక్తులకు దోచిపెట్టడం దుర్మార్గమన్నారు. అనకాపల్లి జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.సన్యాసిరావు, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, పార్టీ నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోరుమబిల్లి శంకర్రావు, ముక్కామల చిన్ని, మత్తు సూరిబాబు, వియ్యపు రాజు, కొండూరు వీరాచారి, విన్నింటి రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో:

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కేంద్రంలో గల బెల్లం మార్కెట్లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల సుబ్బలక్ష్మి, అధ్యక్షురాలు పరమేశ్వరి మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువై, స్వేచ్ఛ స్వాతంత్ర్యం లేని ఈ దేశంలో మహిళలకు రక్షణ ఎక్కడిదని ప్రశ్నించారు. నిజమైన రక్షణ కల్పించినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని అన్నారు. గాంధీ అర్ధరాత్రి మహిళ ఒంటరిగా నడి రోడ్డు మీద నడిచే రోజునే నిజమైన స్వాతంత్రం అన్నారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో స్టాండ్లలో

విశాఖ: నగరంలోని పలు ఆటోస్టాండ్లలో 76వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణలు జరిగాయి. వాంబే కాలనీ, అక్కయ్యపాలెం, హెచ్.బి. కాలనీ లాస్ట్ బస్టాప్ బుధిల్ పార్కు వద్ద ఆటో స్టాండ్లలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్ జె అచ్యుతరావు పతాకావిష్కరణ చేశారు. వాంబే కాలనీ హెచ్.బి. కాలనీ, అక్కయ్యపాలెంలో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి జాతీయ జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారావు, శివాజీ, కేలం శివ పడాల్, గోవింద్, జే ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి ఏడు వార్డులో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. మల్కాపురం సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే పలు పాఠశాలల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: స్వాతం త్ర్య దినో త్సవ వేడుకలు గ్రేటర్ విశాఖ 89, 92, 93, 98వ వార్డులలోని సింహాచలం దేవస్థానం కార్యాలయం, అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంక్, సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రం (పది పడకల ఆసుపత్రి), అడవివరం గ్రంథాలయం, గోపాలపట్నం బాయ్స్ హైస్కూల్, బంక్ సమీపంలో ఆటో స్టాండ్ సోదరులతో పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బెహరా భాస్కరరావు, హరిజన వెంకటాపురం హైస్కూల్‌లో నందవరపు సోములు జెండా ఎగురేశారు. కార్యనిర్వహణ ధికారి కార్యాలయం వద్ద ఈఈ శ్రీనివాసరాజు, ఏఈ శ్రీనివాసరావు, ఇంటర్ నేషనల్ స్కూల్ వద్ద ముత్తంశెట్టి కృష్ణారావు, అడవివరం కో- ఆపరేటివ్ బ్యాంక్ వద్ద కర్రి అప్పలస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గోపాలపట్నం: డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఓ) యొక్క ప్రీమియర్ నేవల్ రీసెర్చ్ ల్యాబ్ నావల్ సైన్స్ టెక్నలాజికల్ లాబొరేటరీ (ఎన్.ఎస్. టి.ఎల్), ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మధ్య ఉల్లాసంగా స్వాతంత్ర్య దినోత్స వాన్ని జరుపుకుంది. ఎన్ఎస్‌టీఎల్‌లోని అత్యుత్తమ శాస్త్రవేత్త, డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్ తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు. డీఆర్‌డీవో మార్గదర్శకాల ప్రకారం అత్యాధునిక నీటి అడుగున ఆయుధాల అభివృద్ధితో స్వయం ప్రతిపత్తిని సాధించే దిశగా ఎన్ఎస్‌టీఎల్ ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

మధురవాడ: స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు పూర్తవుతున్నా దేశ సంపద కొందరి చేతులలోనే కేంద్రీకృతం అయిందని, రెండూ పూటలా ఆహారం లభించని వారు, విద్యా, వైద్య సౌకర్యాలకు నోచకోని వారు దేశంలో ఇంకా ఉండడం దేశ పౌరులుగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గీతంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం ప్రో వైస్ ఛాన్స్‌లర్‌లు ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ జయ శంకర్ వారియర్, డాక్టర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఎన్‌సిసి అధికారి కెప్టెన్ ఎస్.శ్రీని వాసరావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరవాడ: 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన దేశభక్తులను, త్యాగమూర్తులను స్మరించుకొని వారికి నివాళి అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో హేమ సుందరరావు, ఈవోఆర్డీ పద్మజ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్లో సీఐ పెద్దిరెడ్ల ఈశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 85వ వార్డు గొన్న కళాశాలలో చైర్మన్ గొన్న హన్షిత, సెక్రటరీ హేమచంద్‌నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాజువాక సిటీ: గాజువాక అఫీషియల్ కాలనీ డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో పాత గాజువాక కూడలి నుండి చిన గంట్యాడ జగ్గు జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం శ్వాస ఫౌండేషన్ తరపున అరవై వేల చెక్కుని నిర్వాహకులు లక్ష్మణరావు రజనికి అందజేశారు. బీజేపీ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజనదేవి, శంకర రావు, పద్మ, భువనేశ్వరి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల శ్రీ విజ్ఞాన్ టెక్నో స్కూల్‌లో జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మాడుగుల నియోజకవర్గం టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొట్నాల త్రినాథ్, భీమరశెట్టి పైడినాయుడు, ప్రిన్సిపాల్ పైల కొండలరావు, స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదగంట్యాడ: అమరుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవమని సీపీఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ అన్నారు. పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కసిరెడ్డి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యెల్లేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పల్లేటి పోలయ్య, జి.ఆనంద్, కె.అచ్యుతరావు, పోతన్న, సోమేష్, వై.దేముళ్లు, మహిళా సమాఖ్య నేతలు విల్లా సూర్య పద్మ, కె.వనజాక్షి, కె.వి.కుమారి పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: ఎంతోమంది త్యాగఫలం వల్ల స్వాతంత్రం సిద్ధించిందని గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతి రాణి అన్నారు. జీసీసీ కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ శోభ స్వాతి రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో వీరులు అలు పెరుగని పోరాటం చేస్తే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ వైస్ చైర్మన్, ఎండి జి.సురేష్ కుమార్, సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: ప్రతి పౌరుడు అన్ని రంగాలలో రాణించే విధంగా చిన్ననాటి నుంచే కృషి చేయాలని ఎంపీపీ శెట్టి నీలవేణి పేర్కొన్నారు. అనంతగిరి మండలంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆమె పలుచోట్ల పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం, గ్రామ సచివాలయం, బాలికల -1,2 ఆశ్రమ పాఠశాలలో వీహెచ్‌సీలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సర్పంచ్ రూతు, జెడ్పీటీసీ దీసరి గంగరాజులతో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో ఏవీవీ కుమార్, ఏవో లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రరావు, ఏటీ వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల కుమారి, మంగమ్మ, డాక్టర్ జ్ఞానేశ్వరి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, నాయకులు నాగులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండలంలో గల వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జెండా పండుగ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ ఎల్.పూర్ణయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ బొండ వరహాలమ్మ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సీఆర్పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పలసి మాధవరావు, ఎంపీటీసీ కె.బొంజుబాబు, తహశీల్దార్ కృష్ణారావు, గంపరాయి సూరయ్య, కొమ్మ వృద్ధి, సందడి కొండబాబు పాల్గొన్నారు.

అరకులోయ: మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పెద్దలబుడు మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసు బాబు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజ్ కుమార్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నగేష్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఉషారాణి, తహశీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ శెట్టి రోషిణి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వి.త్రినాధరావు, పద్మాపురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెట్టేలి సుస్మిత, కొత్తబల్లు గూడలో సర్పంచ్ రాధిక, గద్యగుడ అంగన్వాడి కేంద్రంలో పొద్దు లలిత కుమారి ఆధ్వర్యంలో ఎంపీటీసీ స్వాభిలక్ష్మి, వ్యాయామ పాఠశాలలో విద్య కమిటీ చైర్మన్ దురియ విజయ రాణి ఆవిష్కరించారు. పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ రమేష్, ఎంపీటీసీలు దుర్యా ఆనంద్ కుమార్, ఎల్బీ భీమరాజు, కోఆప్షన్ సభ్యుడు రహీం తుల్లా, సూపర్ ఎంపీటీసీ స్వామి రామ్మూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త మయూరి రాజారావు పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీ స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వేడుకలు స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా పంచాయతీ కార్యాలయంలో జెండా వందనం చేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, మండల స్థానిక నాయకులు కోన శ్రీనివాసరావు, అప్పలరాజు, నాగ రాజు, సూరి నాయుడు, చందక అప్పలరాజు, సూర్య నారాయణ, వార్డ్ మెంబర్లు దొంతల సురేష్, సంతోష్, అంగన్వాడీ టీచర్లు దొంతల లక్ష్మి, జయ, వాలంటీర్లు లక్ష్మీ, కుమారి పాల్గొన్నారు.

పద్మనాభం: ఎంపీడీఓ కార్యాలయంలో 77వ స్వాతంత్రం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, జడ్పీటీసీ సభ్యులు ఎస్.గిరిబాబు, ఎంపీడీవో ఎం .విజయకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ స్కూలు, పార్టీ కార్యాలయలు వద్ద జెండా ఎగురవేశారు. పాయకరావుపేట నియోజవర్గం ఎమ్మెల్యే గొల్లబాబూరావు స్థానిక తహాసిల్దార్ కార్యాలయం వద్ద జెడాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అలాగే స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో పలు అధికారుల సమక్షంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవరాజు, సిఐ రామచంద్రరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ నరసింహమూర్తి, తహాశీల్దార్ లోకవరపు రామారావు, డిప్యూటీ తహాశీల్దార్ రాజేష్, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ బోట్ల ధనలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, కోరాడ అచ్యుత్ రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను, రౌతు వెంకట్రావు పాల్గొన్నారు.

దుంబ్రిగూడ: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బాకా ఈశ్వరి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ నాగమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి ప్రేమ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్‌డబ్ల్యుఓ రవికుమార్, బాలుర పాఠశాలలో హెచ్ఎం అర్జున్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో స్పెషల్ అధికారిణి సుజాత, గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో హెచ్ఎం సునీత, జాముగుడ గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ శ్రీనివాస్, పోతంగి గ్రామపంచాయతీ సచివాలయంలో సర్పంచ్ వంతల వెంకటరావు, కంద్రుం గ్రామపంచాయతీ సచివాలయంలో సర్పంచ్ కిముడు హరి త్రివర్ణ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ సభ్యురాలు ఎం.గీత, ఉప సర్పంచ్ శెట్టి జగ్గు నాయుడు, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, ఎంపీహెచ్ఈఓ శౌరి పాల్గొన్నారు.

విశాఖ సిటీ: నాణ్యమైన విద్యను నేటితరం యువతకు అందించే దిశగా పనిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని వీసీ ఎగురవేసారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగులలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పివి.రత్నం, డిప్యూటి తహశీల్దార్ పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పెదబాబు, ఎంపిడిఒ మీనాకుమారిలు, మాడుగుల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నాయుడు, ఎంపిటిసిలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అలాగే మాడుగుల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దామోదరనాయుడు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గాంధీ పార్కులో తహశీల్దార్ పివి.రత్నం, ఎంపిపి పెదబాబు, సర్పంచ్ యడ్ల కళావతి, శ్రీనాథు శ్రీనివాసరావు, జడ్పిటిసి కిముడు రమణమ్మ, వైసిపి పట్టణ అధ్యక్షులు బమ్మిశెట్టి శ్రీనివాసరావు, జెండా ఎగరవేశారు.

పలువురు ఉద్యోగులకు అవార్డులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన మండలంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్నదొర చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న వారిలో మండల ప్రత్యేక అధికారి లచ్చన్న, హౌసింగ్ డిఈ వి.విజేయుడు, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్‌డి వై.సత్యనారాయణ, డిప్యూటి తహశీల్దార్ కె.నూకరాజు, పంచాయతీ కార్యదర్శి బిఎబిఎల్ మూర్తి ఉన్నారు. అవార్డు అందుకున్న ఉద్యోగులను పలువురు అభినందించారు.

దేవీపట్నం: దేవీపట్నం ఎస్సై కెవి నాగార్జున ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఇటీవల ఇందుకూరు పేట గ్రామంలో భారీ దొంగతనం కేసును 24 గంటల్లో చేదించి పది లక్షల విలువైన సొత్తును రికవరీ చేసి అటుపై అధికారుల్లో ఇటు ప్రజల్లోనూ గుర్తింపు తెచ్చుకున్నందుకు గాను అవార్డు వరించింది.

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ఈ ఏడాది అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ రావులవలస రామచంద్రరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో సాక్షి టివిలో పని చేస్తున్న రామచంద్రరావు గిరిజన సంప్రదాయం..సంస్కృతి అభివృద్ధి.. సమస్యల పై ఎన్నో కథనాలు అందించారు. దాదాపు మూడు దశాబ్దాలు గా మీడియాలో పని చేస్తున్న రామచంద్రరావు గిరిజన ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బంది పెడుతున్న సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అధ్యయనంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ మేరకు పాడేరు లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇంఛార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. రామచంద్రరావు చేసిన సేవలకు గాను ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు ఆయనను అభినందించారు.

వి.ఆర్.పురం: మండలంలో గత మూడు సంవత్సరాలుగా ఇటీవల సంబవించిన శబరి గోదావరి వరదల సమయంలో నేనున్నాను అంటూ మండలంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ సేవలకు గాను జిల్లా కలెక్టర్, మంత్రి చేతులు మీదుగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వి.ఆర్.పురం తహశీల్దార్ ఎస్.శ్రీధర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

చంద్రబాబు పాదయాత్రకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖలో నిర్వహించిన పాదయాత్రకు పాయకరావుపేట నుండి పలువురు టిడిపి నాయకులు విశాఖకు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, కశింకోట సత్తిబాబు, పెదిరెడ్డి నాగవెంకటరమణ, పల్లా విలియంకేరి, జూరెడ్డి ప్రసాద్, కట్టా శ్రీను, రాజాన ఆది, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, చిరుకూరి పేర్రాజు, దువ్వి శ్రీనివాస్, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పద్మనాభం: మారికవలస కొమ్మాది గ్రామానికి చెందిన గొంప అలేఖ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె భర్త అయినా గోండెల శంకర్రావు తాపీ మేస్త్రి పని నిమిత్తం మద్ది గ్రామానికి చెందిన బుగత సత్యనారాయణ ఇంటి నిర్మాణం చేస్తుండగా సుమారు మూడు గంటల ప్రాంతంలో వచ్చిన ఈదురుగాలలు తట్టుకోలేక ప్రమాదవశాత్తు మూడవ ఫ్లోర్ నుంచి కిందకు పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయం అయినది. చికిత్స నిమిత్తం తిరుమల హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ఎంఆర్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. సిఐ పర్యవేక్షణలో ఏ ఎస్ ఐ ఎన్.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉడా పార్కులో రోలర్ స్కేటింగ్ పోటీలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వుడా పార్కులో దీన స్పీడ్ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ రోలర్ స్కేటింగ్ కాంపిటీషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంలోని అన్ని క్లబ్బుల క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులందరికి 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో పాల్గొన్న వారందరూ విజేత లేనని రాబోయే రోజుల్లో దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా తయారవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోపిక, రాజ్ కుమార్, నాగ వంశం ఏపీ స్టేట్ డైరెక్టర్ కనకల ఈశ్వర్, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రవీంద్ర భరత్, కోచ్ గంగాధర్, ట్రెజర రజియా, ప్రీతం, సుభాషిని, గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పండు పడాల్ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర - చింతపల్లి :- అల్లూరి సీతారామరాజు అనుచరుడిగా స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన గిరిజన స్వాతంత్ర సమరయోధుడు బోనంగి పండు పడాల్ చిరస్మరణీయుడని గొందిపాకల సర్పంచ్ సాగిన వరలక్ష్మి, ఎంపీటీసీ తాంబేల మోహన్ రావులు అన్నారు. నా భూమి - నా దేశం నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం ఆ పంచాయతీ లో సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ మోహన్ రావు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది త్యాగమూర్తులు వారి ప్రాణాలను త్యాగం చేసి మనకు స్వాతంత్ర్యం అందించడం జరిగిందని, వారి త్యాగాలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు నేడు నా భూమి - నా దేశం శిలాఫలకం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెదబరడ ఎంపిటిసి సభ్యులు పొట్టిక లోవరాజు, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్ రావు ఫీల్డ్ అసిస్టెంట్స్ సత్తిబాబు, నారాయణ రావు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎగరని జాతీయ జెండాలు

విశాలాంధ్ర - హుకుంపేట: స్వాతంత్ర సమరంలో ఎంతో ప్రాముఖ్యమైన పాత్రను పోషించి తెల్లదొరలపై పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి స్వాతంత్ర్య దినోత్సవం నాడు కనీసం పూలమాలను అధికారులు, నాయకులు కానీ వేయకపోవటం ఆశ్చర్యంగా ఉందని పలువురు అంటున్నారు. హుకుంపేట మండల కేంద్రం నడిబొడ్డునపై అరకు పాడేరు ప్రధాన రహదారి పక్కన ఉన్న 8అడుగుల విగ్రహం అధికారులకు, నాయకులుకు కానీ కనిపించక పోవటంతో మండలంలో బోర్ మరమ్మతులు చేసే మెకానిక్స్ మధ్యాహ్నాం విగ్రహాన్ని చూసి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. దానిని చూసిన మండల వాసులు వారికి అభినందనలు తెలిపారు. మరో పక్కన ప్రతి ప్రభుత్వం కార్యాలయం వద్ద జెండ పంగ డ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ మండల కేంద్రంలో గల గ్రంథాలయం, పశుసంవర్ధకశాఖ కార్యాలయం, స్థానిక అంగన్వాడీ కేంద్రం వద్ద, బాకూరు పశువైద్యశాల వద్ద జెండ ఎరుగలేదు. 77స్వాతం త్రం ఈ కార్యాలయాలకు ఇంకా రాలేదని పలువురు గుసగుసలాడు తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు స్వాతంత్ర దినోత్సవాలపై నిర్లక్ష్యం చూపించిన వారిపై ఉన్నత స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోక పోవడం వలన క్రింది స్థాయి అధికా రులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

చంద్రబాబు కార్యక్రమానికి తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ర్యాలీ కార్యక్రమానికి 75వ వార్డు కార్పొరేటర్ దంప తులు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. నాయకులు శ్రిముసిరి శ్రీనివాస రావు, ములకల పల్లి పెంటయ్య, కండిపిల్లి రమణ, మొల్లి రమణ, బాబురావు అప్పారావు, పెరుమాళ్, ముత్యాలు, ప్రసాద్, నాగరాజు, అప్పారావు, పులి శ్రీరామ రెడ్డి, చిన పెంటయ్య రెడ్డి,సింహాద్రి, శ్రీను, ఈశ్వర రావు, అక్తర్ రమణ, వెంకట రావు, ఏళ్ళాజీ రావు,సింహాచలం, పెరుమాళ్, అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు కుర్చీలు వితరణ

విశాలాంధ్ర - దేవీపట్నం: అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సౌకర్యార్థం వైసీపీ నాయకులు పోలిశెట్టి శివరామకృష్ణ కుర్చీలను బహుకరించారు. సోమవారం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 1.2 దేవీపట్నం, రమణయ్యపేట అంగన్వాడీ సెంటర్లలోని 60 మంది విద్యార్థులకు రూ .8500 విలువ గల కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ కోటేశ్వరమ్మ, రమణయ్యపేట టీచర్ విజయలక్ష్మి, వార్డ్ మెంబర్స్ బుర్రే ఆనందరావు, కొడమంచిలి పోసియ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - యస్. రాయవరం: మండల కేంద్రం ఎస్. రాయవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు 10 వేల రూపాయలను ప్రధానోపాధ్యాయుడు మేడిశెట్టి సత్యనారాయణకు అందజేశారు. 1990- 91 సంవత్సరానికి చెందిన టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు సహకారంతో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు, కోన రామ్మోహన్ రావు, మేడిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మంగళవారం కల్వరి బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి ఎం ఆశీర్వాదం ఆధ్వర్యంలో కైలాసపట్నం గ్రామంలో 100 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబురావు పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఇతర పెద్దలు గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివా లయం సిబ్బంది, కల్వరి బాప్టిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బరిలో దిగుదాం...బలాబలగాలు తేల్చుకుందాం....

విశాలాంధ్ర - పాయకరావుపేట: బరిలో దిగుదాం...బలాబలగాలు తేల్చుకుందాం....అని తెలుగు దేశం పార్టీ నుండి సస్పెండ్ అయిన పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు, మాజీ పట్టణ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు, సుంకర సూరిబాబు, కలిగట్ల శ్రీను, గొల్లపల్లి నాగు తదితరులు మాట్లాడుతూ సస్పెండ్‌కు కారణమేంటో ఇన్‌ఛార్జిగా ఉన్న వంగలపూడి అనిత, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సమాధానం చెప్పాలన్నారు. సస్పెండ్ ఎత్తివేయాలని పార్టీ అధిష్టానాన్ని కోరామన్నారు. అంతేగాని కాళ్లు పట్టుకొని బ్రతిమలాడాల్సిన అవసరం లేదన్నారు. మాజీ జడ్పీటీసీ వంకా సత్యనారాయణ, ఈదటం నాయకులు సత్తిబాబులపై కేసులు పెట్టి 25రోజులపాటు జైల్లో ఉంచితే నాయకులు ఏం చేశారని ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన రాంజీ అనే వ్యక్తిని ఎమ్మెల్యేగా ఉన్న వంగలపూడి అనిత చెప్పుతో కొడితే మేమే అండగా నిలిచామన్నారు. పాయకరావుపేట పట్టణంలో 5ఎంపిటిసిలు గెలిపించామని చెప్పుకుంటున్నారని, అయితే అభ్యర్థులు గెలిచారేగాని నాయకులు చేత గెలిపించబడలేదన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు ఏపార్టీకి చేశారో, ప్రచారం నాగరాజుపేట రైల్వే గేటు దాటలేదని విమర్శించారు. పార్టీలో పదవుల్లో ఉన్నవారు, ఇన్‌ఛార్జిగా ఉన్నవారు విభేదాలు తప్పించి, సస్పెండ్‌ను ఎత్తివేసి అందరూ కలిసి పని చేసేటట్టు చేయాలని, అపుడే పార్టీకి, ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థికి నష్టం లేకుండా ఉంటుందని తెలిపారు. గత ఎన్నికల్లో డాక్టర్ బంగారయ్య ఓడిపోవడానికి కారణం ఎవరని ప్రశ్నించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు కొవ్వూరులో ప్రచారం చేశారని విమర్శించారు. గోరంతను కొండంత చేస్తే పార్టీకే నష్టమని అధిష్టానం గ్రహించాలని నాయకులు సూచించారు. ఈకార్యక్రమంలో తలారి రాజా, భజంత్రీల శివ, పడాల కోటి, వెలుగుల నూకరాజు, గంపల సుబ్బారావు, నారపురెడ్డి నానాజి, బాలకృష్ణ, రామోజు గౌరి, సఖిలేటి నాగేశ్వరరావు, కోడూరి నూకరాజు, ముత్తి జగదీష్, భద్రం, థామస్, అల్లు శ్రీను, చందక అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాయకరావుపేటలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, ఎంపీడీఓ సాంబశివ రావు, తహశీల్దార్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పీసీసీ డెలిగేట్ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగుర వేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 600మంది విద్యార్థినులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మోర్త సింహాచలం, పోలవరపు అప్పలరాజు, నడింపల్లి నూక రాజు, కక్కల బుజ్జి, గారా సూర్యారావు, చింతలపు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. శ్రీప్రకాష్‌లో, కనొస్సా పాఠశాలలో, పోలీస్‌స్టేషన్‌లో సీఐ అప్పలరాజు జాతీయ జెండాను ఎగుర వేశారు. శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో వైసీపీ నాయకులు జగతా శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగుర వేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జయప్రకాష్ జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని వెంకటనగరం శివారు రాజా నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు నగదు పంపిణీ చేశారు. పాయకరావుపేట పంచాయ తీలో సర్పంచ్ గారా ఉషశ్రీ జాతీయ జెండా ఎగుర వేశారు.

యస్.రాయవరం: మండలంలోని 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన ఎస్ రాయవరం తహసిల్దార్ మండల పరిషత్ కార్యాలయాల వద్ద పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు జెండాను ఎగరవేశారు. అడ్డరోడ్డులో ఉన్న నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో సీఐ జి. అప్పన్న జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోన లోవ లక్ష్మి, జెడ్పిటిసి కాకర దేవి తహసిల్దార్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మారేడుమిల్లి: 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ప్రభుత్వ ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మనకు స్వాతంత్రం రావడానికి ఎంతోమంది ప్రాణి త్యాగం చేశారని వారి స్మృతులను గుర్తు చేసుకుని జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ లక్కుండా రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



తగరపువలస: ఆనందపురం మండలంలో ఉషా విద్యానికేతన్ పాఠశాలలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కరస్పాండెంట్ చందక పాండురంగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ముందుగా జెండా వందనం చేసి విద్యార్థులతో స్వాతంత్ర గీతాలను ఆలపించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ 76 వస్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎందరో అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకొని వారి త్యాగాలే మనకి ఈనాడు స్వాతంత్రం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ యర్రారావు, హెచ్ఎం అల్లి శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ జాతీయ జెండాను ఎగరవేసి వందనం స్వీకరించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ ఎస్సై రవీంద్ర, సీఆర్పీఎఫ్ కార్యాలయంలో, మండలంలో వివిధ పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలల్లో, గ్రామ సచివాలయ కార్యాలయాలు, నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్వీఎస్ రమేష్, తహసిల్దార్ నర్సమ్మ, ఎస్సై రవీంద్ర, వైసిపి మండల అధ్యక్షుడు మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, సర్పంచ్ వెంగడ రమేష్, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలులో చైర్మన్ గాడు వెంకటప్పుడు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంకు చెందిన గోపాలమిత్ర షార్టెడ్ సెమెన్ అమలులో భాగముగా జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రామారావుకు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో రామ్మోహన్, సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, గుడ్డాల ఎల్లయ్య, గాడు తాతినాయుడు, వెంకటరావు పాల్గొన్నారు.

మధురవాడ: మధురవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జీవీయంసీ 5,7 వార్డుల్లో ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ, స్వచ్ఛంద సంస్థలూ, ఇతర సంక్షేమ సంఘాలు ఆధ్వర్యంలో మువ్వన్నెలు రెపరెపలాడాయి. సబ్ రిజిస్ట్రార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తదితర కార్యాలయాలు, వాంబేకోలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల్లో, శ్రీ విద్యా పాఠశాలలో జాతీయ జెండాలు ఎగురవేశారు. 5వ వార్డు కార్పొరేటర్ మల్లి హేమలతా రమణ, 7వ వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ వెంకటరావు, టీడీపీ నాయకులు మల్లి లక్ష్మణరావు, పిళ్లా వెంటరావు, వైకాపా,సీపిఐ,సిపియం తదితర పార్టీల నాయకులు పతాకావిష్కరణ చేసారు. పౌరసంక్షేమసంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ రావు తమ కార్యాల యం వద్ద పతాకావిష్కరణ చెయ్యగా, గౌతం కార్గో సంస్థ తమ దశమ వార్షికోత్సవాన్ని నిర్వహించింది.

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని పాడేరు లోని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా స్వాతంత్ర్యం కోసం పోరాటం జరిపిన అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి. అంబేద్కర్, ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్.ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



చీడికాడ: మండలంలోని 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూరచా జయమ్మ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.వి.రాణి, చీడికాడ వైసిపి కార్యాలయంలో వైకాపా మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు, చుక్కపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ మజ్జి లక్ష్మణమ్మ, దేవానంద్ తునివలసలో సర్పంచ్ పడాల హైమ, శ్రీనివాస్ జాతీయజండా ఏగురవేశారు.



చింతపల్లి: పంద్రాగస్టు వేడుకలను గ్రామ గ్రామాన, పల్లె పల్లెల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు వారి వారి కార్యాలయాల వద్ద పతాకావిష్కరణ చేసి పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ లచ్చా పాత్రుడు, అటవీ శాఖ కార్యాలయం వద్ద డీఎఫ్ఓ సూర్యానారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జడ్పిటిసి పోతురాజు బాలయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ పాత్రుడు, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ రమణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ రుక్మిణి, అలాగేపలుచోట్ల జాతీయ పతాకాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో బలపం సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, ఎంపీడీవో ఆశాజ్యోతి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, ఎంఈఓలు ప్రసాద్, బోడం నాయుడు, పాల్గొన్నారు

వి.ఆర్.పురం: 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని తహశీల్దార్, ఎంపీడీవో, అటవీ శాఖ, వెలుగు ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలలో, కళాశాలలో నువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అబ్దుల్ కలాం స్కూల్ ఆవరణలో జాతీయ పతాకాన్ని మంగళవారం స్కూలు కరస్పాండెంట్ ఎండి సాదత్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురం మండలం గిడిజాల హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ముందుగా పాఠశాలలో స్థానిక నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సకాలును స్థానిక నాయకులు అందజేశారు. ఇందులో భాగంగా 500 మార్కులు దాటిన నలుగురు విద్యార్థులకు ఎస్ స్వాతి, కంది రమ్య, లీలా, వినయ్

విద్యార్థులకు 5000 చొప్పున నగదు బహుమతులను మండల వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, ఉపాధ్యక్షులు కోరాడ ముసలి నాయుడు, స్థానిక సర్పంచ్ షినగం అప్పలరాజు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సత్య మనోహర్ దాస్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా: మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు వాడవాడల ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల వద్ద ఎమ్మెల్యే గొల్ల బాబురావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ హైస్కూల్, పోలీస్ స్టేషన్, కస్తూరిబాయ్ బాలికల విద్యాలయం, పలు ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయాల్లో వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ దత్తుడు సీతబాబురాజు, జడ్పిటిసి ఉమాదేవి, ఎంపీడీవో కాశీ విశ్వనాథం, తాసిల్దార్ జానకమ్మ, వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గొలుగొండ: గొలుగొండ మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం.ఉపేంద్ర జండా ఆవిష్కరణ చేశారు. ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్ లక్ష్మణరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే ఏఎల్ పురం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు నూతన సుజాత, అంబేద్కర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వారు ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొని విద్యార్థి యొక్క గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంబేద్కర్ ఏపీ ఆర్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఘనంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

కూర్మన్నపాలెం: స్వాతంత్ర దినోత్సవం వేడుకలు వాడ వాడల ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా జీవీఎంసీ 87 వార్డులో జరిగిన వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్)పాల్గొని జాతీయ జెండా వందనం చేశారు.వార్డు పరిధి వడ్లపూడి ఎంపీయూపీ స్కూల్, తిరుమలానగర్,డాలీ ప్లే స్కూల్, కే. ఏ ఆర్ ప్లే స్కూల్, జిమ్స్ టాలెంట్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఈయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, విజయరామరాజు, కన్నారావు, పావడ రమణ మూర్తి, గెద్దాడ రాంబాబు, బి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలంలో 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా మువ్వ వెన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక పోలీస్ స్టేషన్లో జాతీయజెండాను అదనపు ఎస్ఐ జాన్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం తెచ్చిన దేశ నాయకులను స్మరించుకోవాలని, స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో గల పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహేశ్వరరావు, ఎం పి డి ఓ కార్యాలయంలో ఎం పి డి ఓ వెంకన్న బాబు జెండా ఆవిష్కరణ జరిపారు. అలాగే కొత్తకోటలో పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ ఇలియాస్అహ్మద్, గుమ్మడి వీధి పాఠశాలలో పెద్దబడి మైన్ స్కూల్, గ్రంథాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్, గ్రామపంచాయితీ కో. పరేటివ్ బ్యాంక్, తదితర అన్ని చోట్ల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ కోన లోవరాజు, గుమ్మడి సత్యదేవ, జెడ్పీ టీసీ తలారి రమణమ్మ, ఆదిమూర్తి, పందల దేవ, శీలం శంకరరావు, గుమ్మడి దోరబాబు, అద్దూరి నానాజీ, కెదారి శెట్టి గున్నాజీ, ఎం పి టి సి లు కుంచా శంకరరావు, పూడి దేవ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్‌లో చంద్రబాబు సమైక్య వాక్....

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జాతీయ జెండాలతో విశాఖ ఆర్కేబీచ్ రెపరెపలాడింది. పంద్రాగస్టు సందర్భంగా ఆర్కేబీచ్లోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి అల్లూరి విగ్రహం వరకు నిర్వహించిన సమైక్య వాక్ లో తెదేపా అధినేత చంద్రబాబుతో పాటు పలువురు పార్టీ నేతలు, నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దాదాపు 2.5 కిలోమీటర్ల మేర చంద్రబాబు జాతీయ జెండా పట్టుకుని నగర వాసులతో కలిసి ముందుకు సాగారు. తొలుత ఆర్కేబీచ్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమైక్య వాక్ అనంతరం ఎంజీఎం గ్రౌండ్లో నిర్వహించనున్న సభలో పాల్గొననున్నారు. వర్గాలకు చెందిన మేధావులతో చంద్రబాబు చర్చించనున్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన ఈ వాక్ 6:30 గంటల వరకు సాగింది. అల్లూరి సీతారామరాజు జంక్షన్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం ఎంజి ఎం పార్కులో విజన్ 2047 డాక్యుమెంటరీ బుక్ ను ఆవిష్కరించారు.

ఐపిఎల్‌కు విశాఖ ప్లేయర్స్‌ని పంపించడమే ధ్యేయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రముఖ ఫ్రాంచైజీ క్రికెట్ జట్టు వైజాగ్ వారియర్స్, దాని ఆంధ్రా ప్రీమియర్ లీగ్ రెండవ సీజన్‌లో కప్పు కైవసం చేసుకుంటుందని వైజాగ్ వారియర్స్ యజమాని గేదెల శ్రీనుబాబు అన్నారు. పీఎం పాలెం క్రికెట్ గ్రౌండ్లో ఆయన విలేకరులతో మాట్లాడారు .ఈ డైనమిక్ టీమ్ ఈసారి కప్పు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు .వైజాగ్ నగరానికే కాకుండా సమీప జిల్లాలైన విశాఖపట్నం మరియు ఆంధ్రప్రదేశ్‌లకు కూడా ప్రాతినిధ్యం వహించి, ప్రాంతీయ క్రికెట్ అభివృద్ధికి తోడ్పడుతుంది.

వైజాగ్ వారియర్స్ ప్లేయర్స్ ఐపిఎల్ స్థానం సంపాదిస్తారు అన్నారు. ఐపిఎల్ ఆటగాడు అశ్విన్ హెబ్బార్ రెండు సీజన్లో కూడా కెప్టెన్సీ లో కొనసాగుతున్నారన్నారు. వైజాగ్ వారియర్స్ కేవలం మ్యాచ్‌లను గెలవడమే కాకుండా క్రికెట్ కమ్యూనిటీని ప్రేరేపించడం , ఆంధ్ర ప్రదేశ్ క్రికెట్ ల్యాండ్‌స్కేప్‌ను ఉన్నతీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది అని సీఈఓ భరణి చెప్పారు. ఆరు టీంలు ప్రస్తుతం లీగల్ లో ఆడుతున్నాయి అన్నారు ఢిల్లీ డేర్ డెవిల్స్ నుంచి వచ్చిన అశ్విన్ కెప్టెన్ గా ఉన్నారని, బ్యాటింగ్ బౌలింగ్ లో కూడా మంచి నిష్ణాతులైనా ప్లేయర్లు టీంలో ఉన్నట్టు తెలిపారు.

కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ముందుగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ , డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాల్గొన్న అతిథిలందరు జాతీయ పతాక వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ , డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఏవో ఈశ్వరరావు , జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర - అరకులోయ: స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా వంద మంది గిరిజన వృద్ధులకు రణజిల్లెడ సమీపంలోని ఓ ప్రవేట్ వి.రిసార్ట్ లో అడ్వకేట్స్ అసోసియేషన్ పర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆసర) వ్యవస్థాపకులు అడ్వకేట్స్ పి.రత్నరాజు,అభిబ్ సుల్తాన్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రగ్గుల పంపిణీ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు న్యాయపరంగా సామాజికపరంగా సేవ చేయాలన్న సంకల్పంతో అడ్వకేట్స్ అసోసియేషన్ ఏర్పడడం సంతోషమని ఇటువంటి సేవలు మరింతగా విస్తరించాలని ఆయన సూచించారు. ఆసరా వ్యవస్థాపకులు అడ్వకేట్ రత్న రాజు ప్రతి ఒక్కరు సేవభావం సమాజంలో సమానత్వం పాటిస్తూ స్వతంత్రాన్ని తెచ్చిపెట్టిన సమరయోధుల ఆశయాలు కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా సాలువ కప్పి మెమొంటును అందజేశారు. అలాగే పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, వైస్ ప్రెసిడెంట్ భగత్ రాం,ఎంపీటీసీలకు,వార్డ్ మెంబర్లకు కూడా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ ప్రతినిధులు మహమ్మద్ షహీన్,సాజిద్ మాలిక్, నరసింగరావు, జయదేవరాజువల్, శివకుమార్, మధుసూదన్ రావు, ఉదయ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

'కెనరా విద్యాజ్యోతి' చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ; బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని పరవాడ కెనరా బ్యాంక్ బ్రాంచి మేనేజర్ బి.రమేష్ అన్నారు. తానాం ప్రభుత్వ పాఠశాలలోని ఉత్తమ విద్యార్థినిలకు మంగళవారం ఆయన కెనరా విద్యాజ్యోతి చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తమ వంతు సాయం అందించే కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంకు విద్యాజ్యోతి పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో 5 నుంచి 7వ తరగతి చదువుతున్న ఉత్తమ విద్యార్థినిలకు ఒకొక్కక్కరికీ 2.5వేలు చొప్పున, 8 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ఉత్తమ విద్యార్థుల ఒక్కొక్కరికీ 5వేలు చొప్పున మొత్తం ఆరుగురు విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. ప్రతీ ఏడాది ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆగని మద్యం, మాంసం విక్రయాలు

విశాలాంధ్ర - చోడవరం : స్వాతంత్ర్య దినోత్సవం రోజున చొడవరంలో మాంసం, మద్యం అమ్మకాలు జోరుగా జరుపుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూత వేటు దూరంలో కొత్తూరు జంక్షన్, చీడికాడ రోడ్ లో స్వాతంత్ర రోజున జరిపిన అసాంఘిక కార్యకలాపాలకు అధికారుల నుండి ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అధికారుల తీరు పై పలు అనుమానాలు కలుగుతున్నాయి అని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీని పై బాధుల పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

అదుపుతప్పిన కారు: టీచర్ మృతి

విశాలాంధ్ర ఆనందపురం: మండలంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందారు వివరాల్లోకి వెళితే కె కోటపాడు మండలం, గుండు పాలెం గ్రామానికి చెందిన సంధ్యారాణి అనే ఉపాధ్యాయురాలు తన స్నేహితులు, స్వాతి ,సునీత తో తగరపువలస నుంచి చోడవరం వెళ్తున్న స్థానిక సొంత్యం నేషనల్ హైవే 16 జాతీయ రహదారిపై వెళ్తున్న కారు టైర్ పేలుపోవడం వల్ల అదుపుతప్పి పల్టీలు కొట్టింది ఈ సంఘటనలో సంధ్యారాణి అనే టీచర్ అక్కడికక్కడే మృతి చెందింది. మిగతావారు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు వెంటనే హాస్పిటల్స్ కి వారిని తరలించారు ఆనందపురం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విశాఖలో వాడవాడలా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు సంస్థల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్సాహభరితంగా నిర్వహించారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పోలీస్ బ్యారెక్స్ లో వివిధ సకటాలు మధ్య, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి విడుదల రజిని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ గౌరవ వందనం స్వీకరించి ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

జీవీఎంసీ ఆధ్వర్యంలో...

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సాయి కాంత్ వర్మతో పాటు ఉన్నతాధికారులంతా తొలిత జీవీఎంసీ గాంధీ అగ్రహారం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో జాతీయ జెండాను మేయర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అధికారులకు కమిషనర్ మేయర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, పలువురు కార్పొరేటర్లు, చీఫ్ ఇంజనీర్ రవి కృష్ణరాజు, చీఫ్ సిటీ ప్లానర్ వి సునీత, అదనపు కమిషనర్లు వర్మ, సన్యాసిరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాఖ పోర్టు ఆధ్వర్యంలో....

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోర్టు చైర్మన్ డా ఎం.అంగముత్తు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం సీఐఎస్ ఎఫ్ జవానుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోర్టు స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పోర్టు ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పోర్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబె, చీఫ్ విజిలెన్స్ అధికారి స్వామి, కార్యదర్శి వేణుగోపాల్, పోర్టు విభాగాధి పతులు ఉద్యోగులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌లో

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఉమ్మడి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 66 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎ.వి.వి.సూర్య ప్రతాప్, అనుసూరి రాధిక, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏ.వి.ఎల్.ప్రసన్నకుమార్, సీజి ఎంలు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, ఓ.సింహాద్రి, ఎస్.మసిలా మని, జె.శ్రీనివాసరావు, ఎం.రామకృష్ణ, ఎం.రవీంద్ర, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: స్వతంత్ర భారతదేశ కోసం ఎంతోమంది ప్రాణార్పణ చేశారని, వారి త్యాగాలను ఎప్పటికీ

మరువకూడదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాడేరు తలారిసింగి పాఠశాల గ్రౌండ్లో కన్నుల పండుగగా జరిగాయి. జిల్లా ఇన్చార్జి మంత్రి హోదాలో మంత్రి అమర్నాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచమే మన వైపు చూసేలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డిని జాతీయ అంతర్జాతీయ సంస్థలు కొనియాడుతున్నాయని ఆయన తెలియజేశారు. అర్హత ప్రామాణికంగా నవరత్నాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. ఈ వేడుకల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పల్గున, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పాఠశాలల ఆవరణలోనూ 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ బంగారి వెంకటేశ్వరరావు, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి ఆవరణలో సూపరిండెంట్ శ్రీలక్ష్మి, లంకవానిపాలెం పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ వేచలపు దొరబాబు, సబ్ స్టేషన్ వద్ద ఏఈ చంద్రశేఖర్‌లు జెండా ఎగురవేశారు. సబ్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటీయు జిల్లా నాయకులు గండి నాయన బాబు, ఎర్ర దేవుడులు పాల్గొని విద్యుత్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. చౌడువాడ, కె.కోటపాడు, ఏ కోడూరు , కొరువాడ జిల్లా పరిషత్ హై స్కూల్స్ వద్ద ఆయా ప్రధాన ఉపాధ్యాయులు మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు.

పెదగంట్యాడ: 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ట్వింకిల్ విద్యానికేతన్ నందు జండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంచిపెట్టి అనంతరం స్కూల్ డైరెక్టర్ బొడ్డెడ వెంకటరమణ మట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలం ఎందరో అమర వీరుల త్యాగఫలం, బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయంతో, బానిస సంకెళ్లు తెంచుకొని, భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు ఈరోజు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడమ్ శాంతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతూరు: చింతూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాత్రికేయులు మునగంటి భాస్కరా చారి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంత్రి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అధ్యక్షులు మంత్రి సత్యనారాయణ గాంధీ విగ్రహానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్‌ను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. మెమెంటో ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ అధ్యక్షులు చౌదరి ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చదలవాడ విజయ్ కుమార్ ,షౌకత్ అలీ, చంటి, జీవన్, రియాజ్, ప్రేమనాథ్, నరసింహారావు, బెజ్జంకి శ్రీనివాసాచారి, ఈశ్వర చారి, ఎస్కే. షాజహాన్, కాసి, నరేష్, సతీష్, అయ్యప్ప, ప్రకాశ్, సాగర్,రేపు సతీష్, టింకు, లక్ష్మణ్, నరెడ్ల ఉదయ్ పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రాంతో పాటు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్, గవర్నమెంట్ జి టి డబ్ల్యూ ఇంగ్లీష్ మీడియం గర్ల్స్, ఇంగ్లీష్ మీడియం బాయ్స్, కేజీబీవీ,ప్రభుత్వ కార్యలయలు, పాఠశాలల్లో 77 స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడీవో కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయల్లో ఎంపిపి కూడా రాజుబాబు, ఎంపిడీవో వెంకటరావు, తహశీల్దార్ రాజ్యలక్ష్మిల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కామయ్యపేటలోని స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్య సమాధి వద్ద స్థానిక సర్పంచ్ బేసు, ఎంపీటీసీ నాగారా జుల ఆధ్వర్యలో మర్రి కామయ్య విగ్రహానికి నివాలిలు అర్పించారు. తూర్పు కనుమల్లో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపు పొంది, పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న సీతమ్మపర్వతం, జెండాకొండలో స్థా నిక గిరిజనులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పాడేరు అల్లూరి కేంద్రంలో ఐటీ శాఖ మరియు భారీ పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, జిల కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీపీఓ అభిషేక్, స్థానిక ఎమ్మెల్యేలు చేతులు మీదుగా స్థానిక ఈవోపీఆర్డి అశోక్ కుమార్ తో పాటు పలు శాఖల అధికారులకు ప్రశంస పత్రాలతో పాటు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి ఒంటుబు ప్రియంక, జిల్లా వాణిజ్యా విభాగం అధ్యాక్షుడు సామ్యూల్ , పంచాయ తీ రాజ్ ఏఈ ఎస్ సంజీవరావు, అర్ ఐ రంగారావులు, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ రమేష్ , స్థానిక వీఆర్వో కొండ బాబు, స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, ఎంపీటీసీ కే రమ, సీని యర్ అసిస్టెంట్ ఎం మోహన్ రావు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కోటగుల్లి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సరిగా అందడం లేదని సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం

చేసారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిరిప్రసాద్ నగర్ లో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. సామాన్యులకు అందని విధంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచి ప్రజలు ఆకలితో అలమటించేలా చేసి దేశం అభివృద్ధి చెందుతోందంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ పెందుర్తి శాఖ కార్యదర్శి ఎన్.అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి జాతియ సేవాసమితి(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహన్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి పతాక ఆవిష్కరణ చేసి 13వ, ఆంధ్రా బెటాలిన ఎన్‌సిసి ఆర్మీవింగ్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈసిఇ సాకాధిపతి డాక్టర్ గోవింద్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికిరణ్, బి.గణేష్, వివిధ శాఖాధిపతులు, ఆఫీసు సిబ్బంది, 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సీలేరు: జికేవీధి మండలంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని దారకొండ కాలనీలో సిపిఐ వార్డు మెంబ్ కడుతూరి సరమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సుంకరి విష్ణుమూర్తి, వలంటీర్ శెట్టి రూప, గడుతూరి చిన్నారావు పాల్గన్నారు. అలాగే దారకొండ సచివాలయంలో సర్పంచ్ నడిగొల్ల రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే దారకొండ జియుపి స్కూల్‌లో వేడుకలు

జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శెట్టి వెంకటేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, డాక్టర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏబులం ఎంపియుపి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ సాగిన శ్రీరాములు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ప్రసన్న, కల్పన, సేల్స్‌మేన్ ఎస్.ఖాగుమతి, రజని, కళ్యాణ్, శ్రీరాములు, రాము, శివ, దారబాబు, చిరంజీవి పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా కేంద్రం ఎన్టీఆర్ స్టేడియంలో మంగళవారం 77 వ స్వాతంత్ర దినోత్సవాలు వైభవంగా జరిగాయి. జిల్లా ఇన్చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తునప్రాయంగా భావించి ఆంగ్లేయులకు పరిపాలన నుంచి భరతమాతరం విముక్తి చేసేందుకు పోరాటం సాగించారన్నారు. వారు చేసిన త్యాగాలు పోరాటాల ఫలితంగా మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించిందని దేశవ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలు జాతీయ గీతాలాపనలు భారతీయతతో వెలుగుతున్న ఘడియలు రోజునే మొదలయ్యాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. అనంతరం పశుసంవర్ధక, మత్స్య, గృహ నిర్మాణ, వ్యవసాయ, గ్రామీణ, అభివృద్ధి విద్య స్త్రీ శిశు సంక్షేమ ఎస్సీ ఎస్ టి బి సి సంక్షేమ ఉపాధి హామీ నీటి సరఫరా వైద్య స్వచ్ఛ సర్వేక్షన్ (జీవీఎంసీ) గ్రామపంచాయతీ దేవాదాయ శాఖల శకటాలు, అగ్నిమాపక శాఖ వారి ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి. అనంతరం అత్యుత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు, పోలీసు అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రదర్శించిన శకటాలలో ప్రథమ స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాలలో విద్యాశాఖ, పశుసంవర్ధక మత్స్య శాఖలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, పోలీసు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, డిఆర్ఓ అనిత పాల్గొన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లి మండల ప్రధాన కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం,ఏమ్ ఈవో కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, మొదలగు ప్రదేశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశ భక్తిని స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనియాడారు.

దేవీపట్నం: అల్లూరి జిల్లా దేవీ పట్నం మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండా రెపరపలాడింది. కార్యాలయాల్లో విద్యాలయాల్లో విద్యా సంస్థలు లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపిపి కుంజం మురళీ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. శరభవరం సచివాలయంలో సర్పంచ్ కొమరం లక్ష్మీ దేవీ దేవీపట్నం కాలనీలో కుంజం రాజమణి, ఇందుకూరు పేటలో సర్పంచ్ కారం కృష్ణ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

ఎటపాక : 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు పురస్కరించుకుని వెలుగు కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎటపాక మండలం లోని గన్నవరం ఎంపిపి పాఠశాల లో చైర్మన్ పి. మోహన్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రవళిక, పోస్ట్ మాస్టర్ చిలుకూరి శ్రీను, అంగన్ వాడి కార్యకర్త విజయకుమారి, విద్యార్థుల తల్లి తండ్రులు పి. దుర్గా ప్రసాద్, పి. రాణి జయమ్మ పాల్గొన్నారు. చింతల చెరువు పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు పుల్లమ్మ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకుంటూ సంబురాలు జరుపుకున్నారు.

కొయ్యూరు : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆజాదిక అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా వాడవాడలా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ

వేడుకల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు రమేష్ జెండాను ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా పలు సచివాలయాలు పంచాయితీ కేంద్రాల్లో ఆయా సర్పంచులు ఎంపీటీసీలు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో లాలం సీతయ్య, తహసిల్దార్ తిరుమలరావు, కాకరపాడు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సూరిబాబు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.